# ఖమ్మం.. పసుపు మయం...

## బాబు బహిరంగ సభకు భారీ ఏర్పాట్లు




మంగళవారం జరిగే తెదేపా బహిరంగసభకు ముస్తాబవుతున్న ఖమ్మం పట్టణంలోని పెవిలియన్ గ్రౌండ్



సభ ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్న ఆర్డీవో చంద్రశేఖర్ రెడ్డి, డీఎస్పీ రామకృష్ణ



సభా వేదిక నిర్మాణాన్ని పరిశీలిస్తున్న తెదేపా నేతలు బాలసాని తదితరులు



మున్సిపల్ కార్యాలయం కూడలి వద్ద తెదేపా జెండాలు కడుతున్న కార్యకర్తలు

న్యూస్‌టుడే, ఖమ్మం(మున్సిపాలిటీ)

చంద్రబాబు బహిరంగ సభకు భారీ ఏర్పాట్లు సాగుతున్నాయి. ఖమ్మంలో తెదేపా అధినేత చంద్రబాబు సభ జరగనున్న నేపథ్యంలో ఖమ్మం పసుపుమయంగా మారింది. జిల్లా తెదేపా ఆధ్వర్యంలో విస్తృతంగా ఏర్పాట్లు చేస్తున్నారు. ఖమ్మం పట్టణం వైరారోడ్డు ఆద్యంతం ప్రచార బోర్డులతో నిండి పోయింది. డిజిటల్ బోర్డులు, తోరణాలు, పార్టీ జెండాలతో నింపేశారు. చంద్రబాబు సైకిల్ యాత్ర సాగే ప్రాంతాల్లో జిల్లాలోని పలు ప్రాంతాలకు చెందిన నేతలు భారీగా స్వాగత బోర్డులను ఏర్పాటు చేశారు. బహిరంగ సభకు శాశ్వత ప్రాతిపదికన ఉన్న స్టేజీని వినియోగించటం లేదు. గ్రౌండ్‌లో మరోవైపు భారీ స్టేజీని ఏర్పాటు చేశారు. జిల్లా ప్రధాన కార్యదర్శి సభా ప్రాంగణంలో ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. ఖమ్మం ఆర్డీవో చంద్రశేఖర్ రెడ్డి, డీఎస్పీ రామకృష్ణలు ప్రాంగణాన్ని పరిశీలించారు.

మహిళలకు, పార్టీ కార్యకర్తలకు, ముఖ్యనేతలకు ప్రత్యేకంగా గ్యాలరీలను ఏర్పాటు చేశారు. సభా ప్రాంగణంలో అధినేత భద్రత దృష్ట్యా ఏర్పాట్లపై తగు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఖానాపురం హవేలీ పరిధిలో చంద్రబాబు పార్టీ జెండాను ఆవిష్కరించనున్నారు. దీని కోసం కొత్త జెండా దిమ్మను భారీగా నిర్మించారు. ఎన్టీఆర్ విగ్రహాన్ని రంగులు వేసి ప్రత్యేకంగా అలంకరించారు. అధినేత సైకిల్ ర్యాలీలో పాల్గొంటుండటంతో కార్యకర్తల్లో ఉత్సాహం హెచ్చింది. మరోవైపు నియోజకవర్గ ఇన్‌ఛార్జులు వారి నియోజకవర్గాల నుంచి భారీగా జన సమీకరణ చేపట్టేందుకు దృష్టి పెట్టారు. బహిరంగ సభ కోసం పోలీస్ శాఖ పటిష్టమైన బందోబస్తును ఏర్పాటు చేస్తోంది.



పట్టణంలో ఏర్పాటుచేసిన తెదేపా కటౌట్లు